మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 15-11-2025 | సంపుటి : 14 | సంచిక :159 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 15-11-2025 | Volume :14 | Issue:159 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## బిహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం



బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం చవిచూసింది. ఈ నేపథ్యంలో బీజేపీ నేతలు కాంగ్రెస్‌పై, ముఖ్యంగా రాహుల్ గాంధీపై తీవ్రమైన విమర్శలతో సెటైర్లు వేశారు. రాహుల్ గాంధీ ఎన్నికల ఓటములకు చిహ్నంగా మారారని, ఆయన నాయకత్వంలో కాంగ్రెస్ నిరంతరం చతికిలపడుతోందని బీజేపీ ఆరోపించింది. ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు మరో దెబ్బగా నిలిచాయని పేర్కొంది.

2004 నుంచి ఇప్పటివరకు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ 95 ఎన్నికల్లో ఓడిపోయిందని బీజేపీ ఒక గ్రాఫిక్ మ్యాప్‌ను షేర్ చేసింది. ఈ మ్యాప్‌లో రాహుల్‌ను ఓటముల సమానార్థకంగా చిత్రీకరించారు. 'సెంచరీ' ఓటములకు ఆయన కేవలం 5 ఎన్నికల దూరంలో ఉన్నారని బీజేపీ ఎద్దేవా చేసింది. ఈ విమర్శలు కాంగ్రెస్‌లోని వైఫల్యాలను మరింత బట్టబయలు చేశాయని బీజేపీ నేతలు అంటున్నారు.బీజేపీ నేత అమిత్ మాలవీయ ఈ సందర్భంగా సోషల్ మీడియాలో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'మరో ఎన్నిక, మరో ఓటమి! ఎన్నికల ఓటముల్లో స్థిరత్వానికి అవార్డులు ఉంటే, అవన్నీ రాహుల్ గాంధీకే దక్కుతాయి' అని ఆయన ట్వీట్

2 లో



### మా రెండేళ్ల పాలనపై

# ప్రజల తీర్పు

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే హైదరాబాద్) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఎన్ని ఓటములు వచ్చినా .. కాంగ్రెస్ పార్టీ ప్రజల మధ్య మనుగడ సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలు శుక్రవారం వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించి.. సన్మానించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పోలైన ఓట్లలో దాదాపు 51 శాతం కాంగ్రెస్‌కు, 38 శాతం ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌కు, 8 శాతం బీజేపీలకు వచ్చాయన్నారు. దీని ద్వారా తమ గత రెండేళ్ల పాలనను ప్రజలు పరిశీలిస్తున్నట్లు స్పష్టమైందన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు వస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపు.. తమ బాధ్యతను పెంచిందన్నారు.

అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో తమకు సానుకూల ఫలితాలు రాలేదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ గుర్తు చేశారు. ప్రజల మన పని తీరును గమనించి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో అనేక సమస్యలు పరిష్కరిస్తున్నామన్నారు. అయితే తమపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎవరి పాత్ర వారు పోషిద్దామని ప్రతిపక్షాలకు ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు.హైడ్రా, ఈగల్ వంటివి ప్రజల కోసం తీసుకు

2 లో

## కర్మ హిట్స్ బ్యాక్..

### ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్..




2 లో

హైదరాబాద్‌నవంబర్ 14 (నమస్తే హైదరాబాద్) : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో వివాదాస్పద ట్వీట్ చేశారు. ఎక్స్ వేదికగా !!!' (కర్మ అనుభవించాల్సిందే) అంటూ సంచలన ట్వీట్ చేశారు. ప్రస్తుతం కవిత చేసిన ట్వీట్ రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. ఎమ్మెల్సీ కవిత ఎవరినీ ఉద్దేశించి ఈ ట్వీట్ చేశారు?, ఆ ట్వీట్ వెనక ఆంతర్యం ఏంటి?, బీఆర్ఎస్ ఓటమిని ఉద్దేశిస్తూ ఆమె ఈ ట్వీట్ చేశారా? అనే చర్చ జరుగుతోంది. ఇటీవల మీడియా ముందుకు వచ్చి మాజీ మంత్రి హరీష్ రావు, ఎంపీ సంతోష్ కుమార్ పై

## రిగ్గింగ్ చేసి గెలిచిన కాంగ్రెస్:



2 లో

# బిహార్ విజయం..

## ఆల్ టైమ్ రికార్డ్: ప్రధాని మోదీ..




న్యూఢిల్లీ: నవంబర్ 14 (నమస్తే హైదరాబాద్) :ఎన్డీయే ప్రభుత్వానికి ప్రజామోదం ఉండటం వల్లే బిహార్‌లో ఘనవిజయం సాధించా మని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బిహార్‌లో ఎన్డీయే సర్కార్ అఖండ విజయం సాధించడంతో ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాల యంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రధాని మాట్లా డారు. ఈ సందర్భంగా ప్రధానికి పార్టీ కార్యా లయం వద్ద ఘనస్వాగతం లభించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 స్థానాలకు గానూ ఎన్డీయే సుమారు 202 సీట్లు కైవసం చేసు కోగా.. తేజస్వి సారథ్యంలోని మహాగ ఠ్‌బంధన్ కేవలం 35 సీట్లతో ఘోర వైఫల్యాన్ని చవి చూసింది.

కట్టా సర్కార్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదు బిహార్ ప్రజలు ఎన్డీయేకు చారిత్రక తీర్పు ఇచ్చారని ప్రధాని తన ప్రసంగంలో పేర్కొన్నారు. కట్టా సర్కార్ ఇక ఎప్పటికీ అధికారంలోకి రాదని విపక్ష కూటమికి చురకలు అంటించారు. భవిష్యత్తులో అసాధారణమైన అభివృద్ధిని రాష్ట్రం చూడనుందని భరోసా ఇచ్చారు. ఎన్డీయేకు 2010 తర్వాత అసాధారణమైన తీర్పును ఈరోజు ప్రజలు ఇచ్చారని, ఎన్డీయేలోని అన్ని పార్టీల తరఫున తాను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. బిహార్‌లోని కొన్ని పార్టీలు బుజ్జగింపు రాజకీయాల కోసం మహిళలు, యూత్ (%వ్%)ను వాడుకునే వారని, అయితే ఈ ఫార్ములా ఇప్పుడు బెడిసికొట్టిందని అన్నారు.

దేశంలో యువ జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రాల్లో బిహార్ ఒకటని, ఇందులో అన్ని కులాలు, మతాలకు చెందిన వారున్నారని మోదీ చెప్పుకొచ్చారు. వారి కోరికలు, ఆకాంక్షలు, కలలకు గతంలోని జంగిల్‌రాజ్ సర్కార్ గండికొట్టిందని చెప్పారు. ఇప్పుడు ప్రజలు బిహార్

2 లో

# డిసెంబర్ 8,9 తేదీల్లో

## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే హైదరాబాద్) : డిసెంబర్ 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వహించబోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ సమ్మిట్ గురించి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సాయంత్రం సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, డీజీపీ శివధర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొని పలు



అంశాల మీద చర్చించారు.సమీక్షలో ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏమన్నారంటే.. 'ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా - 2025 నిర్వహించుకుంటున్నాం. డిసెంబర్ 8న ప్రజా ప్రభుత్వ రెండో వార్షికోత్సవం వైభవంగా నిర్వహి ంచాలి. డిసెంబర్ 9 న 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకోబోతున్నాం. తెలంగాణ భవిష్యత్ కు రోడ్ మ్యాప్ రూపొందించుకోబోతున్నాం. పాలసీ ఆధారంగానే భవిష్యత్ నిర్ణయాలను తీసుకునేందుకు వీలుంటుంది. పాలసీ డాక్యుమెంట్ తో పెట్టుబడిదారులకు ఒక స్పష్టత వస్తుంది. శాఖల వారీగా పాలసీలకు సంబంధించి సమ్మిట్ లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ నెలాఖరులోగా శాఖల వారీగా పాలసీ డాక్యుమెంట్ సిద్ధం చేయాలి. ఈ గ్లోబల్ సమ్మిట్ కు వివిధ దేశాల ప్రతినిధులను ఆహ్వానించండి. వివిధ దేశాల ప్రతినిధులు వస్తున్న నేపథ్యంలో సెక్యూరిటీ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## నా కొడుకు జ్ఞాపకాలతో బాధపడుతున్నాను:

### -బాబు మోహన్



చిన్నతనంలో పోలీస్ అవ్వాలనే కోరిక, 'జంబలకడి పంబ' సినిమాలో పోలీస్ పాత్రతో కొంతవరకు నెరవేరిందని ప్రముఖ నటుడు బాబు మోహన్

2 లో

## కిషన్ రెడ్డి సంచలన కామెంట్స్

న్యూఢిల్లీ, నవంబర్ 14 (నమస్తే హైదరాబాద్) జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. జూబ్లీహిల్స్‌లో తాము ఎప్పుడూ ఒక కార్పొరేటర్ కూడా గెలవలేదని... స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుంచి ఎప్పుడు గెలవలేదని అన్నారు. తాము ఉన్నంతలో ప్రయత్నం చేశామని చెప్పారు. ఎంఐఎం మద్దతు, డబ్బుతోనే జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ గెలిచిందని అన్నారు. ప్రత్యేక పరిస్థితులలో జూబ్లీహిల్స్ ఎన్నికలు జరిగాయని.. తమ పార్టీ అక్కడ బలహీనంగా ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని విశ్లేషించుకుంటామని అన్నారు. ఓల్డ్

2 లో



# ఇది భూకంపానికి ముందు వచ్చే చిన్న ప్రకంపన: సీఎం రేవంత్

వచ్చామన్నారు. కానీ వాటిపైనే ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో ఈ విష ప్రచారం ఆపాలంటూ బీఆర్ఎస్ నేతలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమానికి బీఆర్ఎస్ అడ్డు తగులుతోందన్నారు. జూబ్లీహిల్స్‌లో తమ గెలుపు రెండేళ్ల పాలనకు ప్రతిఫలమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇప్పటికైనా అర్థం చేసుకుని సహకరించాలంటూ బీఆర్ఎస్, బీజేపీలకు సీఎం రేవంత్ రెడ్డి హితవు పలికారు.రాష్ట్రాభివృద్ధికి కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సహాయ నిరాకరణ చేస్తున్నారని విమర్శించారు. కిషన్‌రెడ్డికి వచ్చిన ఓట్లలో 25 శాతం మాత్రమే ప్రస్తుతం వచ్చాయన్నారు. ఇది భూకంపానికి ముందు వచ్చే చిన్న ప్రకంపన లాంటిదని సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఇప్పుడు అప్రమత్తం కాకపోతే కిషన్‌రెడ్డి భూ స్థాపితం అవుతారని హెచ్చరించారు. ఇప్పటికైనా తన పద్ధతి మార్చుకోవాలంటూ కిషన్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఎవరి పాత్ర ఏమిటో, ఎవరి బాధ్యత ఏమిటో ప్రజలు స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు.

హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనుచిత భాషతో అబద్ధాలను బీఆర్ఎస్ ప్రచారం చేసిందని తెలిపారు. గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించడానికి ఈగల్ ఫోర్స్ తీసుకు వచ్చామని వివరించారు. కబ్జాలను అడ్డుకోవడానికి హైడ్రా తీసుకువచ్చామన్నారు. అయితే నగరాభివృద్ధికి బీఆర్ఎస్ సహకరించకపోగా అడ్డుపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎన్నికలప్పుడే రాజకీయ విమర్శలు చేస్తామన్నారు.తెలంగాణ సచివాలయానికి రావాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రానికి సంబంధించి కేంద్రంలో పెండింగ్ ఉన్న అంశాలపై చర్చిద్దామని కిషన్ రెడ్డిని కోరారు. ఈ మేరకు కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్ వివరాలపై ఉన్నతాధికారులతో సమీక్షించి నివేదిక సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సీఎం రేవంత్ ఆదేశించారు.

# బిహార్ విజయం.. ఆల్ టైమ్ రికార్డ్: ప్రధాని మోదీ..

అభివృద్ధికి ఓటు వేశారని అన్నారు. తన ప్రచారంలో రికార్డు స్థాయిలో ఓటింగ్‌లో పాల్గొనాలని తాను విజ్ఞప్తి చేశానని, అందుకు తగినట్టుగానే అన్ని రికార్డులను ఓటర్లు బ్రేక్ చేశారని ప్రశంసించారు. గౌరవప్రదమైన బీహార్‌కే తాము మొదటి ప్రాధాన్యత ఇస్తామని ప్రధాని హామీ ఇచ్చారు.

# రిగ్గింగ్ చేసి గెలిచిన కాంగ్రెస్:

హైదరాబాద్, నవంబర్ 14: జూబ్లీహిల్స్‌లో రౌడీయిజంతో ఉప ఎన్నిక జరిగిందని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామ్యంగా జరిగిన ఎన్నిక ఇది అని ఆమె అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందారు. ఈ నేపథ్యంలో మాగంటి సునీత తనదైన శైలిలో స్పందించారు. ప్రజలను భయపెట్టి ఓట్లు వేయించుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై ఆమె మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రిగ్గింగ్ చేసి గెలిచిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. ఈ ఉప ఎన్నిక నిర్వహణలో ఎన్నికల సంఘం (ఈసీ) విఫలమైందన్నారు. కాంగ్రెస్‌ది అసలు గెలుపే కాదని.. నైతికంగా తానే గెలిచానని ఈ సందర్భంగా మాగంటి సునీత స్పష్టం చేశారు.

# కిషన్ రెడ్డి సంచలన కామెంట్స్

సిటీలో కూడా ఏ పార్టీ గెలవదన్నారు. ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తామన్నారు. ఎంఐఎం సహకరించడం వల్లే కాంగ్రెస్ పార్టీ గెలిచిందని వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ఏం చేశాడని అనుకూలంగా ఆయనకు ఓటేయాలని ప్రశ్నించారు. రెండు పార్టీలు కూడా కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాయని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించలేదని... దీనిపై తాము ఫిర్యాదు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలపై దృష్టిపెట్టామని.. జీహెచ్ఎంసీ మేయర్ పదవి గెలుచుకోవడమే తమ లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# బిహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం

చేశారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకత్వంపై బీజేపీ ఎంత దూకుడుగా ఉందో స్పష్టం చేస్తున్నాయి. రాహుల్ వైఫల్యాలను హైలైట్ చేస్తూ బీజేపీ తమ రాజకీయ వ్యూహాన్ని మరింత బలోపేతం చేస్తోంది.

ఈ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌కు బిహార్‌లో మాత్రమే కాక, జాతీయ స్థాయిలోనూ పెద్ద ఎదురుదెబ్బగా మారాయి. రాహుల్ గాంధీ నాయకత్వంపై పార్టీలోనే అసంతృప్తి ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు, బీజేపీ ఈ ఓటమిని రాహుల్ వ్యక్తిగత వైఫల్యంగా చిత్రీకరిస్తూ, కాంగ్రెస్‌ను మరింత ఇరకాటంలోకి నెట్టే ప్రయత్నం చేస్తోంది. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఈ విమర్శలను ఎలా ఎదుర్కొంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# నా కొడుకు జ్ఞాపకాలతో బాధపడుతున్నాను: బాబు మోహన్

తెలిపారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొని, తన కొడుకు జ్ఞాపకాలతో బాబు మోహన్ కన్నీళ్లు పెట్టుకున్నారు. తన కొడుకు చెన్నైలో ఇంజనీరింగ్ చదువుతున్నప్పుడు రోడ్డు ప్రమాదంలో మరణించాడని, ఎంతో మందిని నవ్వించిన తాను కొడుకు జ్ఞాపకాలతో బాధపడుతున్నానని, ఈ బాధ జీవితాంతం ఉంటుందని అన్నారు.

# పదవులు, అధికారం శాశ్వతం కాదు



మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు స్పీకర్ అయ్యన్నపాత్రుడు చురకలు అంటించారు. ఆక్రమించిన స్థలాల్లో లేఅవుట్స్ వేస్తుంటే ఏం చేస్తున్నారని మంత్రి అనగానిని స్పీకర్ ప్రశ్నించారు. స్టేజ్‌ల మీద ఉపన్యాసాలు ఇస్తే కుదరదని, నియంత్రణ ఉండాలన్నారు. పదవులు, అధికారం శాశ్వతం కాదన్నారు. కూటమి హయాంలో ఏం చేశామో అదే ముఖ్యమన్నారు. ఒకే ప్రభుత్వం కలకాలం ఉంటుందని అనుకోవద్దని, ఎన్టీఆర్, ఇందిరాగాంధీనే ఓడించిన ప్రజలు మన వాళ్లని పేర్కొన్నారు.

# కర్మ హిట్స్ బ్యాక్.. ఎమ్మెల్సీ కవిత సంచలన ట్వీట్..

కవిత సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. అయితే బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన కవిత.. జాగృతి జనం బాట కార్యక్రమంతో ప్రజల్లోకి వెళు_న్నారు. అటు అధికార పార్టీతో పాటు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను టార్గెట్ చేస్తూ కవిత విమర్శల దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. మరోవైపు కవిత త్వరలో సొంత పార్టీ పెడతారనే వార్తలు కూడా వస్తున్నాయి. ఇదిలా ఉంటే.. తాజాగా జరిగిన ఉపఎన్నికలో తమ పార్టీ సిట్టింగ్ స్థానమైన జూబ్లీహిల్స్ గద్దెను బీఆర్ఎస్ కోల్పోయింది. దాదాపు 24 వేల ఓట్ల మెజారిటీ ఇచ్చి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థికి పట్టం కట్టారు.బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా చెప్పబడే హైదరాబాద్.. మెల్లిగా తన దిశను మార్చుకుంటున్నట్లు కనిపిస్తోంది. హైదరాబాద్ లో అనివార్యం అయిన ఉపఎన్నికలు బీఆర్ఎస్ పార్టీకి కలిసిరావడం లేదనే చర్చ ఆ పార్టీ నేతల నుంచే వినిపిస్తోంది. గత ఏడాది బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఉపఎన్నిక వచ్చిన సంగతి తెలిసిందే.. అయితే ఆ ఉపఎన్నికలో బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీగణేష్ విజయం సాధించారు. తాజాగా మాగంటి గోపినాథ్ మృతితో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వస్తే.. ఈ ఉపఎన్నికలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించారు. తెలంగాణలో జరిగిన రెండు ఉపఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా.. రెండు సిట్టింగ్ స్థానాలను బీఆర్ఎస్ పార్టీ కోల్పోయింది.

# తిరుమలగిరి తోపుడుబండ్ల కార్మికులపై అధికారుల వేధింపులు అరికట్టాలి.

## సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య.







**తిరుమలగిరి నవంబర్ 14. నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** తిరుమలగిరి మండల కేంద్రంలో ఉన్న తోపుడు బండ్ల కార్మికులపై పోలీసుల వేధింపులు మానుకోవాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య శుక్రవారం రోజు తిరుమలగిరి ఎక్స్ రోడ్లో తోపుడుబండ్ల కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం వారు మాట్లాడుతూ, తిరుమలగిరి ఎక్స్ రోడ్ నందు తోపుడుబండ్ల వల్ల ట్రాఫిక్ ఎలాంటి అంతరాయం లేదు,ఎక్స్ రోడ్ నందు నాలుగు కూడలిలో అనగా తొర్రూర్ రోడ్డు సూర్యాపేట రోడ్డు మోత్కూర్ రోడ్డు జనగామ రోడ్డు ఈ నాలుగు కూడలిలో పెట్టినటువంటి టిఫిన్ సెంటర్లకు ఇంటి యజమానులు ఒక బండికి నెలకు 8 వేల నుండి 6000 రూపాయలు కిరాయి లక్ష రూపాయలు అడ్వాన్స్ పెట్టుకొని ఆర్ అండ్ బి రోడ్డును కిరాయికి ఇచ్చుకొని పైసలు పోగు చేసుకుంటున్నారు. ఇంటి యజమానులు ఒక మనిషి టిఫిన్ చేయడం కోసం వారు వెహికల్ రోడ్డుపై ఆపి పదినిమిషాలు టిఫిన్ చేసి చాయ్ తాగినందుకు ఎంత సమయం పడుతుందో ఒక్కసారి ఆలోచించగలరు. అదే వ్యక్తులు పండ్లు కొనడానికి మా దగ్గర నిలబడేది రెండు నిమిషాలు మాత్రమే మా వల్ల ఎలాంటి అంతరాయం లేదు. ఈ సందర్భంగా వారు అన్నారు. తోపుడుబండ్ల కార్మికులు అత్యధిక ప్రజలు ఎస్సీలు, ఎస్టీలు నిరుపేదల మాత్రమే, పండ్లు, పూలు అమ్ముకునేవారు కూరగాయలు అమ్ముకునే వారు అత్యధిక ప్రజలు ఎస్సీలు వీరు పండ్లు కూరగాయలు పూలు అమ్ముడు పోని రోజు బయట పారబోసి ఉట్టి చేతులు ఇంటికి పోవలసిన పరిస్థితి వారికి ఉన్నదిపనులు కూరగాయలు పారబోసి అనేక సందర్భాలలో అప్పుల పాలైన పరిస్థితి వారికి ఉన్నది రోజువారి పైనాన్సులు కట్టలేక పూటకి వెళ్ళాక పిల్లలను పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్న తోపుడుబండ్ల కార్మికులు యందు దయ తలచి తోపుడుబండ్లను యధావిధి స్థానంలో ఉంచగలరని మనవి చేస్తున్నాం జ్యూస్ సెంటర్లు టిఫిన్ సెంటర్లు పానిపురి బండ్లు ఇవన్నీ ఆర్ అండ్ బి రోడ్డు మీదనే పెట్టింది తప్ప మరి ఇంకోటి కాదు ఉదాహరణకు మీకు కొన్ని ఫోటోలు కూడా పెట్టడం జరుగుతుంది. ఆ ఫోటోలను ఒక్కసారి పరిశీలించండి స్ట్రీట్ బండి డబ్బా టుంట్రాన్స్ఫారం కాడ ఉంటది ఆ డబ్బా పెట్టడం కోసం తన సూర్యాపేట కాంప్లెక్స్ పై ఇల్లు కిరాయి తీసుకొని నెలకు 30 వేల రూపాయలు కడుతూ 3 లక్షల రూపాయలు అడ్వాన్స్ పెట్టి ఆర్ అండ్ బి రోడ్డు మీద బండి పెట్టుకుని వ్యాపారం చేస్తున్నాడు దీంతో తమరికి తెలిసి ఉంటుంది ఒక టిఫిన్ సెంటర్ బండి వెనక ఇల్లు కిరాయి తీసుకొని 3 లక్షల రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి నెలకు 30 వేల రూపాయలు కట్టుకుంటూ ఆర్ అండ్ బి రోడ్డు మీద బండి పెట్టింద్రు వీళ్ల వల్ల అంతరాయం కలుగుతుంది తప్ప తోపుడుబండ్ల కార్మికుల వల్ల అంతరాయం కలగటం లేదని సవినయంగా మనవి చేస్తున్నాం తిరుమలగిరి ఎమ్మార్వో గారుస్థానిక మున్సిపల్ కమిషనర్ గారు మరియు ఎస్ఐ గారు సంబంధిత అధికారులు ఎక్స్ రోడ్ నందు ఎవరి ముందు ఎక్కువ బండ్లు ఆగుతున్నాయి ఎక్కడ ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందో అని పరిశీలన చేసి వారిపై చట్టపరమైన చర్య తీసుకోగలరని తమరికి మనవి చేస్తున్నాం తోపుడుబండ్ల కార్మికులకు పూర్తి రక్షణ కల్పిస్తూ వారికి న్యాయం చేయగలరని ఆశిస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కడెం లింగయ్య సిఐటియు నాయకులు పానగంటి శీను బూర్గుల ప్రభాకర్ కందుకూరి వెంకన్న నలుగురి రమేష్ నీరుమాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు

# హెూప్ అఫ్ హంగర్ వారి ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు

## పాల్గొన్నకార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లోని హెూప్ అఫ్ హంగర్ సేవా సంస్థ వారి పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలలో పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా పాఠశాల పిల్లలు నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జోహార్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ బాలల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అని చెప్పి, రేపు దేశం బాగుండాలన్న దేశ భవిష్యత్తు బాగుండాలన్న అది నేటి బాలల చేతుల్లోనే ఉంటుంది అన్న చాచా నెహ్రూ మాటలను ఆదర్శంగా తీసుకుంటూ బాల బాలికలందరూ మంచిగా చదువుకొని అత్యుత్తమ శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. హెూప్ అఫ్ హంగర్ వారు ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ డే వేడుకలలో పిల్లలతో కలిసి పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పిల్లలను స్కూల్లకు పంపించడానికి కూడా ఆర్థికస్తోమత లేక ఇబ్బంది పడుతున్న కుటుంబాలలోని పిల్లలకు ఉత్తమ విద్య అందిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ వ్యవస్థాపకురాలు ఆలేఖ్యకు మరియు వారి బృందానికి కృతజ్ఞతలు తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, పాండు గౌడ్,



పోశెట్టిగౌడ్, సంతోష్ బిరాదర్, వెంకటేశ్వరరావు, రవి కిరణ్, కృష్ణారావు, రమణ రెడ్డి, మీరయ్య, మహేందర్, హేశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం అందజేసిన చర్మకారుల సేవా సంఘం



**నమస్తే హైదరాబాద్** చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతి పత్రం ఇచ్చినఏపీ చర్మకారుల సేవా సంఘం నాయకులు. ఆంధ్రప్రదేశ్ చర్మ పరిశ్రమ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఐఏఎస్ కు ఆంధ్ర ప్రదేశ్ చర్మకారుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్ల రాజారావు లిడ్ క్యాప్ రాష్ట్ర కార్యదర్శి గార్లపాటి దాసు లెదర్ టెక్నీషియన్ శివారెడ్డి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కబ్జాకు గురి అయిన లెదర్ పార్క్ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి 300 కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని లిడ్ క్యాప్ సంస్థకు మాదిగ నిరుద్యోగ యువతకు 300 ఉద్యోగాలు ఇవ్వాలని. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో లెదర్ పార్కుల నిర్మించాలని. అన్ని జిల్లాలలో చర్మకారులకు మరియు డప్పు కళాకారులకు ప్రభుత్వము నుండి ఒక్కొక్కరికి రెండు లక్షలు రుణము మంజూరు చేయించాలని అర్జీ ఇవ్వగా స్పందించిన మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఐఏఎస్ ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఎడవల్లి గ్రామంలోనూ మరియు ఎన్టీఆర్ జిల్లా జి కొండూరు మండలం వెల్లటూరు గ్రామంలో రెండు చోట్ల లెదర్ పార్కుల నిర్మించి లిడ్ క్యాప్ లో ఉద్యోగులను నియమిస్తామని హామీ ఇచ్చినారు. అంతేకాకుండా విజయవాడ ఆటోనగర్ లో నున్న లిడ్ క్యాప్ భూమిని పి పి పి విధానంతో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి లిడ్ క్యాప్ భూమిని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. లిడ్ క్యాప్ మూతపడుతుందన్న పుకార్లను ఎవరు నమ్మవద్దు. ప్రభుత్వ నిర్వాహణలోనే నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చలకా భాస్కరరావు అంబోజి శ్రీనివాసరావు కొండూరు సుబ్బారావు వడ్డేశ్వరం రాజారావు మొదలగు వారు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

### సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ )** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ భారీ మెజార్టీ తో గెలిచిన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం చేసిన అభివృద్ధిని చూసి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు, ఈ కార్యక్రమంలో, ఎన్ ఐ సియుఐ మండల అధ్యక్షుడు కొంగారి ఉమేష్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి, తోటకూరి పాండు కృష్ణ, వడపల్లి రవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య, నీలారపు మహేష్, ఆకుల వెంకటయ్య, ఎండి జాకీర్, రసూల్, జక్కుల గంగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ నవంబర్ 14 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శనివారం (15.11.2025) ఘట్కేసర్ ఏఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం 10.00 నుంచి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు యమనంపేట, ఇస్మాయిల్ ఖాన్ గూడ. మధ్యాహ్నం 14.00 నుంచి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఎన్ఎఫ్సీ నగర్. మధ్యాహ్నం 15.00 నుంచి 15.30 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, బోకేనిగూడ కూడా అగ్రికల్చర్ ఏరియా, ఘనపూర్ అగ్రికల్చర్ ఏరియా. పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం (15.11.2025) నారపల్లి ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం 11.00 నుంచి 12.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సప్తగిరి కాలనీ, సత్తిరెడ్డి ఏజిఎల్ బావి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, వెంకటాద్రి టౌన్షిప్, చౌదరిగుడ, విజయపురి కాలనీ, శివాజీ నగర్, ఓయూ కాలనీ, మహాలక్ష్మి పురం, సప్తగిరి కాలనీ, సురేందర్ రెడ్డి కాలనీ, బాబా నగర్, గణేష్ నగర్, నారపల్లి, చౌదరిగుడా, సుప్రభాత్ టౌన్షిప్, ఓయూ కాలనీ, గుర్రంలో ఎక్స్ రోడ్, సదాశివ నగర్, శివాజీ నగర్, యాదాద్రి కాలనీ, రామాలయం కాలనీ . ఉదయం 11.00 నుంచి 13:00 వరకు డాక్టర్స్ కాలనీ, స్వర్ణగిరి కాలనీ, అరుంధతి కాలనీ, వెంకట సాయి నగర్, వైష్ణవి ఎంక్లేవ్, పి జె ఎస్ కాలనీ, శేషాద్రి ఎంక్లేవ్, చౌదరిగుడా విలేజ్. మధ్యాహ్నం 14.00 నుంచి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు కొర్రెముల విలేజ్, చౌదరిగుడా విలేజ్, వెంకటాపూర్ విలేజ్, పెనుగూడెం విలేజ్, 2 బిహెచ్కె, బాలాజీ నగర్, సాద తల్లిగుడా, సుప్రభాత్ టౌన్షిప్, ఓయూ కాలనీ, కుర్రంలో ఎక్స్ రోడ్, వైభవ్ గార్డెన్, వైభవ్ గ్రీన్ హెూమ్స్, వెంకట సాయి ప్రేమ్ నగర్, వినాయక నగర్, రానా బేకరీ ఎక్స్ రోడ్, విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

## ఉప్పల్ బబుల్స్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా చిల్డ్రన్స్ డే: ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్. ఐ. చిరంజీవి




**ఉప్పల్, నవంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ బబుల్స్ ప్రైమరీ స్కూల్లో చిల్డ్రన్స్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎస్. ఐ. చిరంజీవి హాజరై కేక్ కట్ చేసి పిల్లలతో గడిపారు పిల్లలకు కేక్ తినిపించు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ చందన శ్రీనివాస్ గౌడ్ టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై చిరంజీవి మాట్లాడుతూ చిన్నతనం మరువలేని తనం మరుపురానితనం జీవితంలో ఒక్కసారి వచ్చే ఈ ఆనందాన్ని చిల్డ్రన్స్ డే గా జరుపుకోవడం మనకే సాధ్యం ఇదే మన దేశ సంస్కృతి గా పేర్కొన్నారు.పిల్లలంటే పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు ఎంతో ప్రేమ. అందుకే పిల్లలంతా ఆయన్ను చాచా నెహ్రూ అని పిలిచేవారని అన్నారు. ఆయన జన్మ దినోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్నాం. బాలలకు ప్రేమను, సంరక్షణను, నాణ్యమైన విద్యను ఇవ్వడమే ఈ బాలల దినోత్సవ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పిల్లల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుల ప్రయత్నం ఎంతో అభినందనీయమన్నారు. వారికి ఇష్టమైన రీతిలో విద్యను అందిస్తున్న బబుల్స్ ప్రైమరీ స్కూల్ యాజమాన్యాన్ని ఎస్సై చిరంజీవి అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం చిరంజీవిని ఘనంగా సత్కరించారు.



## ట్యూషన్ సెంటర్లో ఘనంగా బాలల దినోత్సవం



**కాజీపేట నవంబర్ 14 నమస్తే హైదరాబాద్** బాలల దినోత్సవ సందర్భంగా మడికొండ డాన్ బోస్కో నవజీవన్ సాయంకాల ట్యూషన్ ఆధ్వర్యంలో, వస్కుల కుమారస్వామి, హనుమకొండ హేమలత, అధ్యక్షతన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, బహుజన సమాజ్ పార్టీ వరంగల్ ఇన్చార్జి ప్రవీణ్ కుమార్, విచ్చేసి చిన్నారులతో కేక్ కటింగ్ చేపించారు. అలాగే డ్రాయింగ్ కాంపిటీషన్లో మొదటగా వచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా చిన్నారులకు పట్ల ఆయనకున్న ప్రేమ నేటి బాలలే రేపటి పౌరులు అని శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం ముందుకు వెళ్లిందని ప్రణాళికలు పారిశ్రామికి కరణ సాగునీటి అభివృద్ధి విద్య విస్తరణ ఇవన్నీ దేశాభివృద్ధి దిశగా నడిపించిందని అనే విషయాన్ని చిన్నారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న యువతి ఆరోగ్యం కోసం నిధులు మంజూరు చేయించిన బండి రమేష్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** గత కొన్ని నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఫిరోజ్గూడ గ్రామానికి చెందిన ఉడగండ్ల విలియమ్ కూతురు ఉడగండ్ల బ్లెస్సి అనే యువతి అనారోగ్యం గురించి తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఒక పూట ఆహారం స్వీకరించే పరిస్థితి లేకున్నా ఆమె ఆరోగ్య ఆర్థిక సహాయం కోసం అత్యవసర నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రి ఆరోగ్య సహాయ నిధి (%ూూజ%)క్రింద లక్షా యాభై వేల రూపాయలు (?150000.00) మంజూరు చేయించి, ఇట్టి చెక్కును శుక్రవారం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని నిరూపించారు. ఈ కార్యక్రమంలో తూము వేణు ,పుష్ప రెడ్డి, లక్ష్మయ్య ,ప్రకాష్ ముదిరాజ్ , చున్ను పాషా ,మేఘనాథ్ ,మహేష్ ,మధు ,గోపాల్ చౌదరి ,వాసు, ఎజాజ్, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు....

### పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** : నేటి బాలలే రేపటి పౌరులని, బాల బాలికల బంగారు హొభవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.లింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కు పిల్లలంటే చాలా ఇష్టమని అందుకే ఆయన పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే ను జరుపుకుంటారు అన్నారు. నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టమని నేటి బాలలే రేపటి పౌరులు అనే లక్ష్యంతో పిల్లల అభివృద్ధి కోసం అనేక సంస్కరణలు అమలు చేశారని అన్నారు.అనంతరం పాపిరెడ్డి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మదర్ సేవ సమితి చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు.ముందుగా జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో హొజెడ్ పి హెచ్ ఎస్ హొశేరిలింగంపల్లి ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, పాపిరెడ్డి నగర్ ఎంపిపియస్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్, ఉపాధ్యాయులు మహేందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, వీరేశం, శ్రీనివాసలు సుమలత, విమల కుమారి హొస్థానిక నాయకులు ప్రభాకర్ రెడ్డి, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, కే రమేష్, కుమార్, ప్రవీణ్, దామోదర్, నర్సింహా, రాజు, మల్కయ్య, నర్సింహా, నాందేవ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి నరేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఆజాద్ యూత్ సభ్యులు.




**తిరుమలగిరి, నవంబర్ 14 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి:** తొండ గ్రామంలో దసరా రోజు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన గుండ్లపల్లి నరేష్ కుటుంబానికి ఆజాద్ యూత్ సభ్యులు నరేష్ సతీమణికి 34 వేల రూపాయలు అందించడం జరిగింది. గుండ్లపల్లి నరేష్ కు భార్య,కుమారుడు, కూతురు ఉన్నారు. యూత్ సభ్యులు మాట్లాడుతూ నరేష్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గ్రామస్తులందరూ కూడా ఆజాద్ యూత్ సభ్యులను అభినందించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జెండా ఎగురవేసిన కాంగ్రెస్

### సంబరాలు నిర్వహించిన యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక భారీ మెజారిటీతో (24,711 ఓట్ల మెజారిటీతో) విజయం సాధించిన సందర్భంగా 124 అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హెూటల్ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి 'జై కాంగ్రెస్ పార్టీ' 'జైజై రేవంతన్న' నినాదాలతో సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి గణనియంగా పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, షౌకత్ అలీ మున్నా, సంగమేష్, రాషీద్, నవాజ్, దుర్గేష్, మహేష్, సంతోష్ బిరాధర్, గిరి, సతీష్, సుధాకర్, శ్రీను, వెంకట్, హనుమంతు, మొహమ్మద్, రాజు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల్లో కొత్తగా పింఛన్లు




**నమస్తే హైదరాబాద్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యార్థులు, రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ఇలా ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పలు పథకాలు అమలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల కింద వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడేవారికి ప్రభుత్వం పింఛన్లు అందిస్తోంది. కేటగిరీల వారీగా ఈ పింఛన్లు నెలకు రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకూ ఉన్నాయి. అయితే ఏపీలో పింఛన్లకు సంబంధించి ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు కీలక వ్యాఖ్యలు చేశారు. పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలో జరిగిన ఓ కార్యక్రమంలో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. వినుకొండ నియోజకవర్గానికి సంబంధించి ఐదు మండలాలతో పాటుగా, టీడీపీ పట్టణ పార్టీ అధ్యక్షులు, టీడీపీ అనుబంధ విభాగాలకు ఇటీవల నియామకాలు చేపట్టారు.కొత్తగా నియమితులైన వారితో శుక్రవారం రోజున ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవీ ఆంజనేయులు, వర్ల రామయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన జీవీ ఆంజనేయులు.. గత వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తల పింఛన్లు తొలగించారని ఆరోపించారు. అర్హులైన 3 లక్షల మంది టీడీపీ కార్యకర్తలకు పింఛన్లను తొలగించారని జీవీ ఆంజనేయులు ఆరోపించారు. వచ్చే మూడు నెలల్లో అలాం పింఛన్లు కోల్పోయిన టీడీపీ కార్యకర్తలు అందరికీ కచ్చితంగా పింఛన్లు ఇప్పిస్తానని జీవీ ఆంజనేయులు హామీ ఇచ్చారు.మరోవైపు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పథకం కింద ఏపీలో వివిధ వర్గాలకు ప్రతి నెలా పింఛన్లు అందిస్తున్నారు. వృద్ధులు, వితంతువులకు ప్రతి నెలా నాలుగు వేల రూపాయలు చొప్పున పింఛన్లు అందిస్తున్నారు. అలాగే దివ్యాంగులకు రూ.6000 చొప్పున ప్రతి నెలా పింఛన్ అందిస్తున్నారు. పూర్తి వైకల్యంతో బాధపడేవారికి రూ.15000 చొప్పున పింఛన్ అందిస్తున్నారు.ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు, ట్రాన్స్ జెండర్లు ఇలా వివిధ వర్గాలకు ఏపీ ప్రభుత్వం పింఛన్లు అందిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారై ఉండి.. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి.. అన్ని అర్హతలు కలిగిన వారికి పింఛన్లు అందిస్తున్నారు. మరోవైపు ఏపీలో కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ మొత్తం పెంచిన సంగతి తెలిసిందే.

# ట్రాక్టర్ ఢీకొని 8వ తరగతి విద్యార్థి మృతి ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ పై కేసు నమోదు




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** ట్రాక్టర్ ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన శుక్రవారం జనగామ జిల్లాలో విషాదం నింపింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు జనగామ జిల్లాలోని దేవరుప్పుల మండలం రంభోజిగూడెం గ్రామానికి చెందిన నక్కిరెడ్డి కృష్ణా రెడ్డి కుమార్తె నక్కిరెడ్డి పూజ (13) చిన్నమడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతుంది. రోజు మాదిరిగానే పాఠశాలకు తన సైకిల్ పై చిన్నమడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళుతున్న క్రమంలో చిన్నమడూరు గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ వెనుక నుంచి సైకిల్ ను ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విద్యార్థిని జనగామలోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించినట్లు తెలిసింది. ప్రస్తుతం మృత దేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించిన్నట్లు, చిన్నమడూరు గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని మైదం జోగేశ్వర్, ఇదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గుర్రం కుమార్ లపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ




**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :** బాలల దినోత్సవ సందర్భంగా దేవరుప్పుల మండలం కామరెడ్డి గూడెం గ్రామంలోని సెకండరీ పాఠశాల విద్యార్థులకు కియా ఫౌండేషన్ హైదరాబాద్ ప్రతినిధులు రామిండ్ల యాదగిరి, శ్యామల కిషోర్, దిలీప్, పత్తి భరత్ శుక్రవారం విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజేంద్రకుమార్ మాట్లాడుతూ కియా ఫౌండేషన్ హైదరాబాద్ ప్రతినిధులు విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్, రమాదేవి, అరుణ, లక్ష్మణరావు, శోభారాణి,అన్వర్, సుల్తాన్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ త్రిపురల పెళ్లి రోజు అన్నదానం



**నమస్తే హైదరాబాద్)** తూర్పు గోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామస్తులు కొవ్వూరి వీర రాఘవ రెడ్డి (ఉల్లిపాయల రాఘవ )సరోజినీ ల కుమారుడు విజయ్ శంకర రెడ్డి త్రిపుర ల పెండ్లి రోజు సందర్బంగా ఈ రోజు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు.విజయ్ అమెరికా లో ఉంటూ తన మాతృ భూమి పై మమకారం తో బలభద్రపురం లో నిరుపేదలకు ఆకలి తీర్చే కార్యక్రమం లు చేపడుతూ పేదలకు అండగా నిలుస్తున్నారు. కె అర్ కె ట్రస్ట్ ద్వారా సంవత్సరంలో పది రోజుల పాటు అన్నదానం చేసి అనేక మంది వృద్ధులుకు ఆకలి తీరుస్తూ విజయ్ అందరి మన్ననలు పొందారు. ట్రస్ట్ ఏర్పడినప్పటి నుండి విజయ్ తన వంతు సహకారం అందిస్తూ తమకు ఎంతో సాయం గా వుంటున్నారని చెపుతూ ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి విజయ్ త్రిపుర లకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా విజయ్ అమెరికా నుండి ఫోన్ లో మాట్లాడుతూ, పేదవాడి ఆకలి తీర్చడంలో తృప్తి ఉందని అందుకే ఆకలి తీర్చే విషయం లో సేవా కార్యక్రమంలు అందిస్తూ ఉన్న కె అర్ కె ట్రస్ట్ కు నావంతు సాయం అందిస్తున్నానని తెలిపారు. ఈ సందర్బంగా విజయ్ తండ్రి వీర రాఘవ రెడ్డి మాట్లాడుతూ కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ద్వారా జరిగే సేవా కార్యక్రమంలు వల్ల అనేక మంది నిరుపేదలు ఆకలి తీర్చుకొంటూ ఉన్నారని తెలిపారు. ఈ సేవా కార్యక్రమంలకు ఎటువంటి సహాయం అవసరం ఐనా ముందు ఉంటామని వీర రాఘవ రెడ్డి తెలిపారు. ఈ సందర్బంగా ట్రస్ట్ కార్య వర్గసభ్యులు విజయ్ త్రిపుర లకు పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని విజయ్ త్రిపుర లను ఆశీర్వదించారు.

# జలమండలి అధికారులతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమావేశం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి** అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సూచించారు మియాపూర్ డివిజన్హౌ మయూరి నగర్ కాలనీలోని జలమండలి కార్యాలయంలో డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన హౌపలు అభివృద్ధి పనులపై శుక్రవారం హౌజలమండలి డిజిఎం హౌనారాయణ, మేనేజర్ సునీత లతో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్హౌ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో కలిసి పని చేయాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, హౌప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పని చేయాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అన్నారు. రోడ్డు కట్టింగ్ సమయంలో మంచి నీటి పైప్ లైన్ ,డ్రైనేజీ పైప్ లైన్ వేసేటప్పుడు తవ్విన రోడ్ల ను వెంటనే మరమత్తులు చేయాలని, యుజిడి , రోడ్లు పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మంచి నీటి సరఫరా వ్యవస్థను సరిగ్గా నిర్వహించాలని, డ్రైనేజీ పొంగిపొర్లితుండడంతో హౌకాలనీలో హౌప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సమస్య పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని హౌఅభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రులు ఎమ్మెల్యేలు





**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్ ):**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా శుక్రవారం పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి,రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా,సీఎం రేవంత్ రెడ్డి ఉప ఎన్నికల్లో విజయం పార్టీ శ్రేణుల సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో జరిగిన ఉప ఎన్నికల్లో పథకబద్ధంగా ప్రచారం నిర్వహించడంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శ్రమ, పార్టీ బలగాల సమన్వయం ప్రశంసనీయమని ముఖ్యమంత్రి అభినందించారు. అలాగే టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మహిళా నేతలను ముందుకు తీసుకువెళ్లడంలో, బూత్ స్థాయి కార్యకర్తలతో సమన్వయం సాధించడంలో కీలకపాత్ర పోషించిన తీరు సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు.

ఉప ఎన్నికల్లో పగలు రాత్రి తేడా లేకుండా కఠినంగా శ్రమించిన పాలకుర్తి సమ్మక్క సరక్కలను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా గుర్తించి అభినందించారు. కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించడంలో వీరి సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు.

సమావేశంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతంపై కూడా నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితం ప్రభుత్వం చేపట్టిన ప్రజాకేంద్రీకృత పాలనపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని ముఖ్యమంత్రి తెలిపారు.

# చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 50 లక్షల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల

## ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం : ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల





**ఉప్పల్, నవంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ లో పలు కాలనీలో బస్తీల్లో 1 కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో కోటి రూపాయల వ్యయంతో నూతన కల్వర్టు నిర్మాణ పనులు చేపడుతున్నామని సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీవరేజ్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ హనుమాన్ టెంపుల్ నుండి దాస్ రేషన్ షాప్ వరకు, చిల్కానగర్ అవుట్ పోస్ట్ వెనకాల కట్ల దౌఖాన గల్లీ నుండి మెడిప్లస్ మెడికల్ షాప్ వరకు, చిల్కానగర్ శివాలయం నుండి బొడ్రాయి వరకు నూతన సీవరేజ్ పైప్ లైన్ కొరకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. చిల్కానగర్ డివిజన్ లో ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని, దశలవారీగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని సుమారు 80% పనులు పూర్తయ్యాయని మిగతా 20% పనులు కూడా త్వరతగతిన పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లోఒక్కస్థానం నుంచి ఏకంగా 22 స్థానాలకు ఎగబాకి

బీహార్ శాసనసభ ఎన్నికల తుది ఫలితాల్లో ఎన్డీఏ ఎవరూ ఊహించని స్థాయిలో సత్తా చాటింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను మించి భారీ విజయం దిశగా అడుగులు వేస్తోంది. ముఖ్యంగా 200 మార్కును దాటి డబుల్ సెంచరీ చేసింది. అయితే ఇందులో మరో ఆశ్చర్యకరమైన అంశం కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. శ్రీరామ చంద్రుడికి ఆంజనేయుడిలా.. మోదీకి చిరాగ్ పాశ్వాన్ నిలిచారు. ఒకప్పుడు ఒకే ఒక సీటుకు పరిమితమై.. రాజకీయాల్లో వెనక్కి నెట్టబడ్డారని భావించిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ.. ఇప్పుడు ఏకంగా 22 స్థానాల్లో ఆధిక్యంలో దూసుకుపోతూ ఎన్డీయే కూటమికి అత్యంత బలమైన భాగస్వామిగా ఉద్భవించింది.ఈ అనూహ్య విజయం చిరాగ్ పాశ్వాన్‌కు అప్పటి వరకు అంటగట్టిన 'ఓటు కట్టర్' అనే ముద్రను చెరిపివేసింది. ప్రస్తుతం ఎన్డీయే కూటమిలోని బీజేపీ, జేడీ(యూ)లతో కలిసి పోటీ చేసిన ఎల్జేపీ(ఆర్వీ) చరిత్రలో ఇదే అత్యుత్తమ అసెంబ్లీ ఎన్నికల ప్రదర్శనగా నిలిచింది. ఈ భారీ పురోగతి అధికార కూటమి గెలుపు ఉత్సాహాన్ని మరింత పెంచడమే కాకుండా.. పాట్నాలోని రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చివేసింది.2020 ఎన్నికలతో పోలిస్తే ఇది నాటకీయ మలుపుగా నిలుస్తోంది. అప్పటి ఎన్నికల్లో చిరాగ్ ఒంటరిగా 137 స్థానాల్లో పోటీ చేసినప్పటికీ ఒకే ఒక్క సీటు గెలిచారు. అయితే అప్పటి ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకున్న ఆయన ప్రచారం.. జేడీ(యూ) ఓట్లను చీల్చడం ద్వారా ఆ పార్టీ బలం 71 నుంచి 43 స్థానాలకు పడిపోవడానికి దోహదపడింది. కానీ ఈసారి ఎల్జేపీ(ఆర్వీ) కేవలం 'స్పాయిలర్' పాత్రకే పరిమితం కాలేదు. వారికి కేటాయించిన 29 సీట్లలో 22 స్థానాల్లో ఆధిక్యం సాధించడం ద్వారా.. ఆ నిర్ణయం సరైనదేనని రుజువు చేశారు. ఈ ఫలితాలు చిరాగ్‌ను ఈ ఎన్నికల కీలక విజేతలలో ఒకరిగా నిలబెట్టాయి.పార్టీలో అంతర్గత గొడవలు, బాబాయ్ పశుపతి నాథ్ పరాస్‌తో చీలిక తర్వాత చిరాగ్ రాజకీయంగా తన బలాన్ని క్రమంగా పునరుద్ధరించుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి ఎన్డీయేలోకి తిరిగి వచ్చి, పార్లమెంట్ స్థానం గెలుచుకుని, మోదీ మంత్రివర్గంలో స్థానం సంపాదించారు. 43 ఏళ్ల చిరాగ్ గతంలో నితీష్ కుమార్‌పైనే అభ్యంతరం ఉందని.. ప్రధాని నరేంద్ర మోదీ లేదా బీజేపీతో కాదని పదేపదే చెప్పారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఆయన ఆ వైరాన్ని పూర్తిగా పక్కన పెట్టారు. ఆయన పార్టీ ఉత్తర, మధ్య, దక్షిణ బీహార్‌లలోని బహదూర్‌గంజ్, గోవింద్‌గంజ్, మహువా, బఖ్తియార్‌పూర్ వంటి కీలక నియోజక వర్గాల్లో ముందంజలో ఉంది. ఈ ధోరణులు కొనసాగితే.. గతంలో అంచున ఉన్న రాజకీయ శక్తి ఇప్పుడు సుస్థిరమైన ఓటు బ్యాంకుతో బలమైన ఎన్డీయే మిత్రపక్షంగా మారినట్లు చరిత్రలో నిలిచిపోతుంది.

# సర్ మౌంట్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





**ఉప్పల్, నవంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** సర్ మౌంట్ స్కూల్ లో చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలకు మరియు తల్లిదండ్రులకు వినూత్నమైన ఆటల ద్వారా తల్లిదండ్రులు వారి బాల్యాన్ని గుర్తుకు చేసుకునేలా కార్యక్రమం సందడిగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉప్పల్ కార్పోరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి తల్లిదండ్రులు పిల్లలు కలిసి ఆటలు ఆడుతుంటే తనకు తన చిన్ననాటి స్కూల్ డేస్ గుర్తుకు వచ్చాయని పిల్లలు అన్ని రంగాలలో రాణించాలని వారికి సహకరిస్తున్న స్కూలు యాజమాన్యం, తల్లిదండ్రులను అభినందించి అందరికీ చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. సర్ మౌంట్ స్కూల్ చైర్మన్ బాణాల విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో దాగి ఉన్న ప్రతిభను వెతికి తీసి దానికి అనుగుణంగా ప్రోత్సహిస్తూ పిల్లల్ని అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేస్తామని తెలిపారు. వారికి ఆసక్తికి తగ్గట్టు బోధన విధానం ఉంటుందని, పిల్లలకందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రావ్య రెడ్డి,కరస్పాండెంట్ మమత, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రామంతపూర్ ప్రధాన రహదారి రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సంబరాలు

## - బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్న నేతలు





**ఉప్పల్, నవంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ కి జూబ్లీహిల్స్ ప్రజలు భారీ ఎత్తున పట్టం కట్టి ఘన విజయం సాధించిన సందర్భంగా రామంతపూర్ %ఽ% హబ్సిగూడ డివిజన్ ల నాయకులు కలిసి రామంతపూర్ రాజీవ్ గాంధీ విగ్రహం దగ్గర బాణ సంచాలు కాలుస్తూ మిఠాయిలు పంచుతూ భారీ ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ప్రజలు ఆశీర్వదించి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బి ఆర్ఎస్ పార్టీ ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మలేదని కాంగ్రెస్ పార్టీని విశ్వసించిందని నమ్మడానికి ఇదొక నిదర్శనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫిక్, రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్, ఉపేందర్ రెడ్డి, వల్లప శ్రీకాంత్ యాదవ్, జలీల్ పాషా, పూస సత్తయ్య, మొగిలి లింగం, శ్రీనివాస్ గౌడ్, బాలయ్య, బాబు, శ్రీనివాస్ చారి, శగా శ్రీధర్, మైనార్టీ రాష్ట్ర నాయకులు యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మమ్మద్ షకీల్, కిషోర్, మైనార్టీ నాయకులు మహమ్మద్ మతిన్, రామంతపూర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సంధ్యారాణి, గాయత్రి గౌడ్, మంగ, శోభ, సూర్య, ఐకాన్ సాయి యాదవ్, చోటు, మామ, జాంగిర్, షేక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయం పట్ల జన సమితి కార్యాలయంలో సంబరాలు





**హైదరాబాద్, నవంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జన సమితి కార్యాలయంలో కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ గెలవడం హర్షించదగ్గ విషయం అన్నారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో గ్రేటర్ హైదరాబాదులో తెలంగాణ జన సమితి పార్టీపై మరింత బాధ్యత పెరిగిందని బస్తీలలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి నాయకులు మరింత కృషి చేయాలని సూచించారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల నాటికి జన సమితి ప్రాబల్యాన్ని పెంచడానికి ప్రణాళిక రూపొందించాలని నగర కమిటీని కోరారు. తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పల్లె వినయ్ కుమార్ , రమేష్ ముదిరాజ్,కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ ,నగర ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ కార్యాలయ ఇన్చార్జి హనుమంత రెడ్డి జూబ్లీహిల్స్ ఇంచార్జ్ హనుమంత గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దారసత్యం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చంద్రగిరి సత్యనారాయణ, నగర నాయకులు మహమ్మద్ అఫ్జల్, మెరుగు శ్రీనివాస్ యాదవ్, రమేష్ సురేష్ ,లక్ష్మణ్,, మాణిక్యం, నాగభూషణం, సుధాకర్, అజయ్ గౌడ్ ,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు



**నమస్తే హైదరాబాద్):** పట్టణంలోని పామూరు రోడ్డు లో బి ఆర్ ఆక్స్ ఫోర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందస్తుగా మాజీ భారత ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,విద్యార్థులు పూలమాలలను వేసి,ఆయన ఆధునిక సాంకేతిక భావాలను,పిల్లల పట్ల ఆయనకు గల ప్రేమను స్మరించుకోవడం జరిగింది.అనంతరం బాల,బాలికలు నృత్య ప్రదర్శనలు, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణమంతా అలరించారు. యాజమాన్య సిబ్బంది విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేసి,స్వీట్స్ పంచిపెట్టి,బహుమతులను అందజేసారు.ఈ సందర్భంగా బి.ఆర్ ఆక్స్ఫర్డ్ విద్యా సంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ప్రతి ఏడాది నవంబర్ 14న జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా చిల్డ్రన్స్ డే జరుపుకుంటారని నేడు పిల్లలందరికీ ప్రత్యేకమైన రోజు అన్నారు.పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.

# మండల క్లస్టర్ యూనిట్ గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ





**నమస్తే హైదరాబాద్ :** సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు ఇది మండల క్లస్టర్ యూనిట్ గ్రామ బూత్ కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ గారు మరియు నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాశ్ నారాయణ గారు

దేశంలో క్రమశిక్షణ అంకితభావం కలిగిన శ్రేణులు తెలుగుదేశం పార్టీ సొంతం

ఐకమత్యంగా పనిచేసి నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలబెడదాం

స్థానిక సంస్థాగత ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి

అత్యధిక కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ

100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల బీమా సౌకర్యాన్ని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారు కల్పించారు అమరావతి రాజధాని రావటంతో మన భూముల విలువలు పెరిగాయి

గత ప్రభుత్వంలో రాజధాని ఎక్కడ అంటే పేరు చెప్పే పరిస్థితి కూడా లేదు

దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది

ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నాం

చెప్పిన మాట ప్రకారం మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం 5000 కేంద్ర ప్రభుత్వం 2000 కలుపుకొని 7000 రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది

గత ప్రభుత్వం 12,500 ఇస్తామని చెప్పి కేవలం 7500 మాత్రమే ఇచ్చింది

ప్రజలకు కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుంది తల్లికి వందనం కింద ఒక కుటుంబంలో పిల్లలు ఎంతమంది ఉన్నా 15 వేల రూపాయలు చొప్పున వేసాము

గత ప్రభుత్వంలో అమ్మ ఒడి అందరికి ఇస్తామని మోసం చేసి ఒకరికె పరిమితం చేశారు అన్నదాత సుఖీభవ మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాము ఒక్కో రైతు కుటుంబానికి కేంద్రం సాయంతో కలిపి ఏడాదికి రూ.20 వేలు.కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు తొలివిడతలో రూ.7 వేలు జమ.

కూటమి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుంటే జగన్ వాటిని చూసి ఓర్వలేక విషప్రచారాలు చేస్తున్నాడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా తల్లికి వందనం, దీపం పథకం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, అన్నా కాంటీన్లు పునరుద్ధరణ యువతకు ఉద్యోగాలు హామీలను అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

జగన్ హయంలో రాక్షస అరాచక పాలన సాగింది

జరిగిన ఎన్నికల్లో ప్రజలు జగన్ కి బుద్ధి చెప్పిన సిగ్గు రాలేదు

కూటమి ప్రభుత్వం చేసే అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ విషప్రచారాలు చేస్తున్నాడు

ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల వార్డు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రావణ్





**నమస్తే హైదరాబాద్ :** తాడికొండ మార్కెట్ యార్డ్ పరిధి ఏటుకూరు రోడ్ లో ఉన్న భ్రమరాంభ జిన్నింగ్ మిల్లులో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ ఈ కార్యక్రమంలో తాడికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, మండలం టీడీపీ నాయకులు, మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.!!



**నమస్తే హైదరాబాద్):** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండల పరిధిలోని శ్రీ సరస్వతి హై స్కూల్ నందు శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారుతి ప్రసాద్ గారు మాట్లాడుతూ... పిల్లలను ఎంతగానో ప్రేమించే జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం భారతదేశంలో ఈ బాలాల దినోత్సవం జరుపుకుంటామని పేర్కొన్నారు. భారతదేశపు తొలి ప్రధాని అయిన జవహర్ లాల్ నెహ్రూ రాజకీయరంగంలో మాత్రమే కాకుండా రచయిత గాను, స్వాతంత్రోద్యమ నాయకుడిగానూ,పారిశ్రామిక రంగంలోనూ దేశానికి ఎంతోగానో సేవలను అందించారని మారుతి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్వో కృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వినయ్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


## బీహార్ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ పార్టీకి చుక్కెదురు



**నమస్తే హైదరాబాద్ :** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్‌కు, మహాకూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సహానీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. శుక్రవారం మధ్యాహ్నం 3:50 గంటల వరకు వెలువడిన ట్రెండ్స్ ప్రకారం, ప్రశాంత్ కిశోర్‌కు చెందిన జన్ సురాజ్ పార్టీ, ముకేశ్ సహానీకి చెందిన వికాశీల్ ఇన్సాన్ పార్టీ ఒక్క స్థానంలోనూ ఆధిక్యం ప్రదర్శించలేకపోయాయి. ఈ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ పార్టీ 'ఎక్స్ ఫ్యాక్టర్'గా నిలుస్తుందని చాలామంది భావించారు. గతంలో 2015లో నితీశ్ కుమార్, 2019లో ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధినేత జగన్, 2021లో పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ విజయాల్లో కీలక పాత్ర పోషించిన పీకే.. సొంత రాష్ట్రంలో సొంత పార్టీని గెలిపించుకోలేకపోయారు. ఎగ్జిట్ పోల్స్ కూడా జన్ సురాజ్ పార్టీకి 0 నుంచి 2 సీట్లు వస్తాయని అంచనా వేయగా, ప్రస్తుత ట్రెండ్స్ దానికి తగ్గట్టే ఉన్నాయి. కౌంటింగ్‌కు ముందు ప్రశాంత్ కిశోర్ కూడా తన పార్టీ అద్భుతంగా రాణిస్తుందని లేదా పూర్తిగా విఫలమవుతుందని వ్యాఖ్యానించడం గమనార్హం. మరోవైపు, మహాకూటమి తరఫున డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ఉన్న ముకేశ్ సహానీ పార్టీ వీఐపీ కూడా దారుణంగా విఫలమైంది. ఆ పార్టీ పోటీ చేసిన 15 స్థానాల్లోనూ వెనుకంజలో ఉంది. సహానీ స్వయంగా పోటీ చేయనప్పటికీ, ఆయన సోదరుడు సంతోష్ సహానీ గౌరా గ్రామ్ నియోజకవర్గంలో 12 మంది అభ్యర్థుల్లో ఎనిమిదో స్థానంలో నిలిచారు. మిథిలాంచల్, సీమాంచల్ ప్రాంతాల్లో మల్లా, సహానీ, నిషద్ వర్గాల ఓట్లను కూడగట్టడంలో కీలక పాత్ర పోషిస్తారని భావించిన సహానీ వైఫల్యం మహాకూటమికి పెద్ద దెబ్బగా మారింది. తాజా ట్రెండ్స్ ప్రకారం, ఎన్డీఏ కూటమి 209 స్థానాల్లో ఆధిక్యంలో దూసుకెళుతుంగా, మహాకూటమి కేవలం 29 స్థానాలకే పరిమితమైంది. బీహార్‌లో ఈసారి రెండు దశల్లో 66.91 శాతం పోలింగ్ నమోదైంది. 1951 తర్వాత ఇదే అత్యధికం.

## రాష్ట్రంలో త్వరలోనే డ్రోన్ ట్యాక్సీలను తీసుకువస్తాం

**నమస్తే హైదరాబాద్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశానికి పెట్టుబడుల ముఖద్వారంగా (గేట్‌వే) తీర్చిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను, ప్రభుత్వ దార్శనికతను ప్రపంచ పారిశ్రామికవేత్తల ముందు ఆవిష్కరించారు. త్వరలోనే ఏపీ నుంచి డ్రోన్ ట్యాక్సీలను ప్రారంభిస్తామని, విశాఖలో 'ఆంధ్రా మండపం' నిర్మిస్తామని కీలక ప్రకటనలు చేశారు. ఈ సదస్సుకు 72 దేశాల నుంచి 522 మంది విదేశీ ప్రతినిధులతో పాటు మొత్తం 2,500 మంది పారిశ్రామికవేత్తలు హాజరయ్యారని చంద్రబాబు తెలిపారు. విశాఖపట్నం అత్యంత సుందరమైన, సురక్షితమైన నగరమని, ఇక్కడి ప్రకృతి వనరులు, బీచ్‌లు, కొండలు ఎంతో ప్రత్యేకమైనవని కొనియాడారు.



## విద్యార్థులకు ఐడి కార్డుల బహుకరణ

**నమస్తే హైదరాబాద్** బాలల దినోత్సవం సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కూనం సుబ్బారెడ్డి మోడల్ ప్రైమరీ స్కూల్ పలుకూరు పాఠశాలలో చదువుతున్న 90 మంది విద్యార్థులకు గుర్తింపు కార్డులను శుక్రవారం బహుకరించారు. ఈ సందర్భంగా దాత మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ తాను ఇదే పాఠశాలలో ప్రాథమిక విద్యాభ్యాసం చేయడం జరిగిందని బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం విద్య కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారని పలుకూరులో మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయడం ద్వారా



తరగతికొక ఉపాధ్యాయుడు, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనం ద్వారా సన్న బియ్యంతో కూడిన భోజనం, స్టూడెంట్ కిట్ ,మనబడి మన భవిష్యత్తు ద్వారా విశాలమైన తరగతి గదులు స్మార్ట్ టీవీ, ప్రొజెక్టర్ ఇంటర్నెట్ సౌకర్యం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్తున్నారని తల్లిదండ్రులంతా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసి తమ విద్యార్థులందరినీ ఇక్కడే చేర్పించాలని కోరారు విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి నాగ కుమార శర్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ పాఠశాల పూర్వ విద్యార్థి మండల విద్యాశాఖ అధికారి సుబ్బారెడ్డి పాఠశాలలోని విద్యార్థులందరికీ ఐడి కార్డులను ఇవ్వడం అభినందనీయం అని తెలిపారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచిన సందర్భంగా హబ్సిగూడలో ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో సంబరాలు





**ఉప్పల్, నవంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ ముఖ్యమంత్రివ అనుముల రేవంత్ రెడ్డి పక్కా వ్యూహరచనతో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వరరెడ్డి, స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి ల కృషి తో భారీ మెజారిటీ తో జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్బంగా రామంతాపూర్ వెంకటరెడ్డి నగర్ మరియు రామంతపూర్ లో ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యం లో బైక్ ర్యాలీ, పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చి, మిఠాయిలు పంచి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆకారకు అరుణ్ పటేల్ మాట్లాడుతూ తాము నిర్వహించిన బూతుల్లో నిర్వహించిన ప్రచారం పెద్ద ఎత్తున ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ నాగారం శ్రీనివాస్ చారి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యూత్ కాంగ్రెస్ కిషోర్, జాంగిర్, తెలంగాణ ఉద్యమకారుడు కనకయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఆకుల సురేష్, శంకర్, ప్రకాష్, భాను, టెంపుల్ డైరెక్టర్ మల్లయ్య, నాగచారి, భాష, ముస్తఫా, అఖిల్,బబ్బి సంధ్య అరుణ్, చిచ్చా నాగేష్ గిరి, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఈనెల 26 తేదీన శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి దుకాణం ఏర్పాటు లైసెన్స్ కై వేలంపాట

**ఉప్పల్, నవంబర్ 14 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామిఈనెల 26 తేదీన మల్లికార్జున స్వామి దేవస్థానంలో - 2026 సంవత్సరానికి కొబ్బరికాయలు, పూజా సామాగ్రి అమ్ముకొనుటకు హక్కు లైసెన్సు కొరకు ఈనెల 26 వ తేదీ బుధవారం ఉదయం 11:00 గంటలకు ఆలయ ప్రాంగణంలో బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో పెద్ది గారి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనదలచినవారు సంబంధించిన షరతులను సమ్మతిని తెలుపుతూ సంతకము చేసినవారు మాత్రమే డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనేవారు 10000 రూపాయలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. లైసెన్స్ కాల పరిమితి 01-01-2026 నుండి 31-12-2026 వరకు ఉంటుందన్నారు.బహిరంగ వేలములో పాల్గొనువారు పైన చూపబడిన వేలము డిపాజిట్ సొమ్ము నగదు / డి.డి. రూపమున చెల్లించి పాటలో పాల్గొని దేవస్థానం వారు నిర్ణయించిన ధరకంటే ఎక్కువ పాడాలని,దేవస్థాన సిబ్బంది మరియు ఆలయమునకు ఏ విధమైన బకాయిలు ఉన్నవారు వేలం పాటలో పాల్గొనుటకు వీలులేదని తెలిపారు.

హెచ్చుపాటదారుని డిపాజిట్ సొమ్ము మినహా మిగిలిన పాటదారుల డిపాజిట్ సొమ్ము బహిరంగ వేలం ముగిసిన వెంటనే తిరిగి చెల్లించబడుతుందన్నారు. డిపాజిట్టాదారుల సమక్షంలో హెచ్చు పాటదారుని పేర పాట కొట్టివేయబడును. హెచ్చుపాటదారుని పేర వేలంవేలం కొట్టివేసిన వెంటనే పాట మొత్తంలో సగం సొమ్మును దేవాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. మిగిలిన సొమ్ము 6 నెలలలోపు చెల్లించవలసి ఉంటుంది అచెల్లించవలసి ఉంటుందన్నారు హెచ్చు పాటదారులు సదరు మొత్తం చెల్లించని యెడల ధరావత్తు సొమ్మును అపరాధము క్రింద జప్తుచేసి రెండవ హెచ్చుపాటదారుని పేరున వేలం నిర్ణయించబడును. (లేదా) తిరిగి బహిరంగ వేలం నిర్వహించబడునని తెలిపారు. బహిరంగ వేలం దేవాదాయ శాఖ వారి ఆమోదపు ఉత్తర్వులకు లోబడి యుండును. ఏ కారణము చూపకుండా బహిరంగ వేలము రద్దు చేయుటకు గానీ, వేలం వాయిదా వేయుటకు గాని దేవాదాయ శాఖ అధికారులకు సంపూర్ణ అధికారం కలదని ఈవో పెద్ది గారి శ్రీకాంత్ తెలిపారు.హెచ్చు పాటదారుడు రూ. 100 స్టాంప్ పేపరు మీద దేవాలయ కార్యనిర్వహణాధికారి కి అదే రోజు అగ్రిమెంట్ వ్రాసి ఇవ్వవలసి ఉంటుందని, రెండు చెక్కులు, ఆధార్ కార్డును కూడా జతపరచాలని సూచించారు. హెచ్చుపాట దారుడు ఏ కారణముల చేతనైనను సొమ్మును చెల్లించని యెడల చట్టపరంగా (లీగల్) చర్యలు తీసుకొబడును. హెచ్చు పాటదారుడు ధరల బోర్డు (2) తయారు చేసి దేవస్థానంలో ఉంచాల్సి ఉంటుందన్నారు.దేవస్థానము వారు నిర్ణయించిన ప్రదేశములోనే సదరు దుకాణము నిర్వహించా లని,కాలపరిమితి ముగిసిన పిమ్మట సదురు దుకాణం ఖాళీ చేసి దేవస్థానమునకు అప్పగించాలని ఆలయ ఈ.వో. పెద్ది గారి శ్రీకాంత్ వెల్లడించారు.

## కృష్ణవేణి పాఠశాల యందు ఘనంగా నిర్వహించిన చిల్డ్రన్స్ డే సెలబ్రేషన్స్








**కాజీపేట నవంబర్ 14 నమస్తే హైదరాబాద్** భారతదేశ తొలి ప్రధానమంత్రి ఆధునిక భారత నిర్మాణ శిల్పి స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మనం చిల్డ్రన్స్ డే ని జరుపుకుంటాం ఈ సందర్భంగా చైర్మన్ వట్నాల శ్రీనివాస్ ఆదేశాల మేరకు కృష్ణవేణి పాఠశాల యందు కూడా చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు నెహ్రూ పటానికి పూలమాలను సమర్పించి విద్యార్థులకు వారి ప్రాముఖ్యతను తెలియజేశారు తదనంతరం విద్యార్థులు మన స్వాతంత్రం కోసం కృషిచేసిన స్వాతంత్ర సమరయోధుల వేషధారణలో అలరించారు చిల్డ్రన్స్ డే సందర్భంగా పాఠశాల యందు డ్రాయింగ్ కాంపిటీషన్ ఎస్సే రైటింగ్ వంటి కార్యక్రమాలను నిర్వహించి వాటిలో గెలిచిన వారికి బహుమతులను అందజేశారు పిల్లలు నృత్యాలు తోపాటు స్పీచ్ లు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి జీవితంలో తల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ తల్లిదండ్రులకు పాదపూజను పాఠశాల యందు నిర్వహించడం జరిగింది పిల్లలకు విద్యతో పాటుగా పెద్దలపట్ల ఎలా వ్యవహరించాలో తెలియజేసేలా ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్న పాఠశాల యాజమాన్యాన్ని తల్లిదండ్రులు అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నుజాహత్ సుల్తానా వైస్ ప్రిన్సిపల్ విజయ్ ఇన్చార్జ్ ఫర్జానా శ్రావణి నవత తోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

# బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయంతో కంబాల ఆధ్వర్యంలో సంబరాలు





**నమస్తే హైదరాబాద్ :** శుక్రవారం వెలువడిన బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడంతో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రోజు బీహార్ ఎన్నికల్లో బీజేపీ ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఎన్డీఏ కూటమికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని రాష్ట్ర ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారన్నారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ గురించి తప్పుగా మాట్లాడిన వారికి ఈ ఫలితాలు చెంపపెట్టు అన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాధారణ పొందిన పార్టీగా బీజేపీ పార్టీ నించిందన్నారు. ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని, బీహార్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన సీట్లే ఇందుకు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ భారత దేశాన్ని ముక్కలు గా విడదీసి పరిపాలించాలని ప్రయత్నాలు చేస్తుందని, ఆరోపించారు. ఈరోజు బీహార్ లో ఎన్డీఏ కూటమి భారీ విజయాన్ని ప్రతి ఒక్కరూ సెలబ్రేట్ చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎండీ లే అవుట్ నుంచి దేవి చౌక్ మీదగా ప్రధాన సెంటర్లోని ఉన్న బీజేపీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాణసంచా కాల్పులు చేపట్టి, కేక్ కటింగ్ నిర్వహించి, వాహనదారులు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, అచ్చరావు, నాగ రమేష్, మండే గౌతమ్, మణికంఠ, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, నెల్లి శ్రీను, కేబుల్ రాజు, హర్ష, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

# పరకామణి కేసులో ఫిర్యాది సతీష్ కుమార్ మరణం ముమ్మాటికి హత్యే.......

## ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ



**నమస్తే హైదరాబాద్ :** టిటిడి పరకామణి కేసు లో ప్రధాన కంప్లైంట్ దారుడు విజిలెన్స్ ఏవి ఏఎస్ఓ అధికారి సతీష్ కుమార్ ను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూ ఆరోపించారు, ఈ సందర్భంగా జగ్గంపేట క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గుంతకల్లు నుండి ఆయన ప్రయాణం చేస్తున్నాడు అని వారు అంటున్నాడు. దుండగులు ట్రైన్ కింద పెట్టీ హత్య చేశారని నేను నమ్ముతున్నాను. లోక్ అదాలత్ లో పెట్టీ కేస్ విత్ డ్రా చేయించిన వారు ఇప్పుడు. సతీష్ కుమార్ వస్తున్న సంధర్భంగా హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేశారు అని ఆయన ఆరోపించారు. గతంలో పరిటాల కేసుల్లో ఉన్న సాక్షులను, వివేకానంద రెడ్డి హత్య కేసులో సాక్షలను ఇదేవిధంగా హతమార్చారు అని ఆయన అన్నారు. ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్నవారే వైసిపి గుండాలు సతీష్ కుమార్ హత్య చేశారు. ఈ విషయాన్ని నేను ఖండిస్తున్నాను. ప్రభుత్వం సొమొటో కేసు గా తీసుకోవాలి. ప్రభుత్వం నిగ్గు తేల్చాలి. సిట్టింగ్ జడ్జితో వాస్తవాలను బయటకు తీయాలన్నారు. వందల కోట్ల రూపాయలు తాడేపల్లి ప్యాలస్ వరకు సంబంధం ఉంది. కాబట్టి ఇందులో ఉన్న ప్రతి ఒక్కరిని వెలికి తీసి తీవ్రంగా శిక్షించాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు పాల్గొన్నారు.

# బాలల హక్కులను కాపాడుదాం గుడ్ షెఫర్డ్





**నమస్తే హైదరాబాద్ :** కోసూరు మండలం అందుకురు హైస్కూల్లో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి గుడ్ షెఫర్డ్ కోసూరు మండల ఇంచార్జ్ తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా సిస్టర్ డియానా విచ్చేసి మాట్లాడుతూ పిల్లల యొక్క జీవితం వాళ్ళ చేతిలోనే ఆధారపడి ఉందని నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని పిల్లలు హక్కులతో పాటు బాధ్యతలు కూడా గుర్తుంచుకోవాలని అన్నారు. మరియు బాగా చదువుకొని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సందేశం ఇచ్చారు. సమస్త సిబ్బంది బత్తుల బాబు మాట్లాడుతూ బాలలకు ఐక్యరాజ్యసమితి కల్పించిన నాలుగు ముఖ్యమైన బాలల హక్కుల గురించి వివరించారు ఒకటి జీవించే హక్కు రక్షణ పొందే ,హక్కు అభివృద్ధి పొందే హక్కు, భాగస్వామ్య హక్కు, అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మారావు మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద సంస్థ మా పాఠశాలకు వచ్చి బాలల దినోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.బాలల హక్కుల వడంబడిక ఆర్టికల్ 28 ప్రకారం పిల్లలకు చదువుకునే హక్కు ఉందన్నారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాల గోడపత్రికలను విద్యార్థులు ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కలిసి ఆవిష్కరించారూ ఈ కార్యక్రమంలో పవన్, భ్యుల, బాల బాబు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యువ బీహార్ నిర్మాణాని కై ఎల్జేపీ కి జై కొట్టిన ఓటర్లు





**నమస్తే హైదరాబాద్ :** పల్నాడులో మిఠాయి లు పంపిణి చేసిన లోక్ జనశక్తిపార్టీ(రామ్ విలాస్) జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్.అబ్ కీ బార్ యువ బీహార్ అని లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వన్ చేసిన ఎన్నికల ప్రచారాన్ని నమ్మి ఓటర్లు జై కొట్టారని పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు. బీహార్ ఎన్నికల ఫలితాల్లో పార్టీ అభ్యర్థులు ముందంజలో ఉండటంతో శుక్రవారం మధ్యాహ్నం పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో పలువురికి మిఠాయి పంపిణి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువకుడు, ఉత్సాహవంతుడు తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ వలే దేశవ్యాప్తంగా బహుజన సమస్యల పై అవగాహనతో పాటు యువ బీహార్ నిర్మాణానికి పాటుపడతాడని ఓటర్లు జై కొట్టిన కొనియడారు. మొత్తం 28 అసెంబ్లీ స్థానాలో పోటీ చేస్తే 22 మంది కి పైగా అభ్యర్థులు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బహుజనులు, పార్టీబలోపేతానికి రాష్ట్ర అధ్యక్షులు చందోలు సత్యనారాయణ తన వంతుగా పాటుపడుతున్నారని ఆయన కొనియాడారు.

# ఆ ఫార్ములా పనిచేసింది.. ప్రధాని మోదీ



**నమస్తే హైదరాబాద్** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి సాధించిన అద్భుత విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆనందం వ్యక్తం చేశారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సభలో మోదీ ప్రసంగించారు. దీన్ని భారత ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించారు. "జయ ఛర్తీ మైయా..." అంటూ తన ప్రసంగాన్ని మొదలుపెట్టిన ప్రధాని మోదీ .. బిహార్ ప్రజలు మరోసారి అభివృద్ధికి, ప్రజా సేవకు పట్టం కట్టారని స్పష్టం చేశారు. తాము ప్రజలకు సేవకులమని.. వారి సంతోషం కోసం కష్టపడతామని వెల్లడించారు. అందుకే బిహార్ రాష్ట్రం మొత్తం 'ఫిర్ ఏక్ బార్ ఎన్డీఏ సర్కార్' అని నినదించిందని తెలిపారు.

కొన్ని పార్టీలు అనుసరించే 'ముస్లిం-యాదవ్' (ఎంవై-%వీ%) అనే పాత బుజ్జగింపు సూత్రాన్ని బిహార్ ప్రజలు ఈసారి తిరస్కరించారని ప్రధాని మోదీ.. పరోక్షంగా మహాఘట్‌బంధన్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. దీనికి బదులుగా.. మహిళలు-యువత (ఎంవై-%వీ%) అనే కొత్త.. శక్తివంతమైన %వీ% కలయిక ఎన్డీఏ అపూర్వ విజయాన్ని సుస్థిరం చేసిందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా బిహార్‌లో ' జంగిల్ రాజ్ (ఆటవిక రాజ్యం)', 'కట్టా సర్కార్ (తుపాకీ పాలన)' యుగం తిరిగి రావడానికి అక్కడి యువత సుముఖంగా లేదని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. బిహార్‌లోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఈసారి ఎలాంటి ఘర్షణలు లేకుండా పోలింగ్ చాలా ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు. జంగల్ రాజ్ అంతం కావడం వల్లే ఈ మార్పు వచ్చిందని తెలిపారు.

1995లో 1500 కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్ జరిగేదని.. 2005కు ముందు కూడా కొన్ని వందల చోట్ల జరిగినట్లు ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ ఈసారి ఎన్నికల్లో ఒక్కచోట కూడా రీపోలింగ్ అవసరం రాలేదని.. ఇది బిహార్‌లో మెరుగైన శాంతి భద్రతలకు నిదర్శనమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 'ముస్లిం లీగ్ మావోయిస్ట్ కాంగ్రెస్'గా మారిపోయిందని.. పూర్తిగా ఆ ఎజెండానే నడుపుతోందని ప్రధాని తీవ్ర విమర్శలు గుప్పించారు. అంతర్గత విభేదాల కారణంగా కాంగ్రెస్ మరోసారి చీలిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.

ఇక తమ ప్రభుత్వం ఛఠ్ పూజను యునెస్కో హెరిటేజ్ లిస్ట్‌లో చేర్చడానికి కృషి చేస్తోందని.. దాని ద్వారా ఈ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యమని ప్రధాని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమికి అద్భుతమైన విజయాన్ని అందించినందుకు నితీష్ కుమార్ నాయకత్వాన్ని.. పార్టీ శ్రేణులను అభినందించారు. ఈ విజయం బిహార్‌ను కొత్త శిఖరాలకు చేర్చడానికి తమలో ఉత్సాహాన్ని పెంచిందని తెలిపారు.

# త్వరలో మోడీ దుర్మార్గమైన పాలనను అంతమొందిస్తాం






**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోర తోటి విజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేటూరి శివా అర్జున్ ఆధ్వర్యంలో జిల్లా యోజన విసురుస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు జోనల్ ఇంచార్జ్ మోరతోటి విజయకుమార్ , మాట్లాడుతూ భారత దేశంలో జరుగుతున్న ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక అవలంబిస్తున్న రాజ్యాంగ వ్యవస్థల నిర్వీర్యం చేస్తూ రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారు అన్ని రాష్ట్రాల్లో ఓట్ చోరీకి పాల్పడుతూ ప్రజల హక్కుగా ఉన్న ఓటుని దొడ్డిదారిలో దొంగలు ఇస్తున్నారు అని విమర్శించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు షేక్ సైదా , రాష్ట్ర ప్రధాన యువజన కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ దాసరి రవి కొండేపి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీపతి సతీష్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పాలేటి మహేష్, ఒంగోలు ఇన్చార్జ్ సంతనూతలపాడు యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు ప్రకాశం జిల్లా యువజన నాయకులు పాల్గొన్నారు ఓట్ జోర్ గద్దే చోర్ గోడ పత్రికల ఆవిష్కరించారు.....

# సినిమా



## ఆ ఇద్దరు హీరోలతో కలిసి సినిమా.. కానీ

ఇప్పుడు అందరి కళ్ళు మహేష్ బాబు, రాజమౌళి సినిమా పైనే ఉన్నాయి. పాన్ వరల్డ్ మూవీగా తెరకెక్కుతున్న ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈ సినిమా నుంచి వస్తున్న అప్డేట్స్.. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, సాంగ్ సినిమా పై హైప్ ను ఆకాశానికి చేర్చాయి. దాంతో ఈ సినిమా ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని ప్రేక్షకులందరిలో ఆసక్తి మొదలైంది. ఇదిలా ఉంటే ఈ నెల 15న జరగనున్న గ్లోబల్ ట్రోటర్ కోసం ఫ్యాన్ అందరూ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈ ఈవెంట్ లో రాజమౌళి ఎలాంటి సర్ప్రైజ్ ఇవ్వనున్నారని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక మహేష్ బాబు రాజమౌళి సినిమాలో హీరోయిన్ గా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుంది.ప్రియాంక చోప్రా నటిస్తున్న తోలి తెలుగు సినిమా ఇది.. అయితే తెలుగులో ప్రియాంక నటిస్తున్న తొలి సినిమా ఇది కాదు. గతంలో ప్రియాంక చోప్రా తెలుగులో నటించింది. ఆమె ఏకంగా ఇద్దరు హీరోలతో కలిసి ఓ సినిమాలో నటించింది. ఇంతకూ ఆ సినిమా ఏదో తెలుసా.? ఆ హీరోలు ఎవరో తెలుసా.? ఆ సినిమా పేరు మరేదో కాదు.. ఆ సినిమా పేరు అపురూపం. 2002లో ప్రియాంక చోప్రా తమిళ్ సినిమాలోకి ఎంట్రీ ఇచ్చింది. అదే సమయంలో తెలుగులోనూ సినిమా చేసింది. ఈ సినిమాలో మధుకర్, ప్రసన్న ఇద్దరు ప్రధాన పాత్రల్లో నటించారు.ఈ సినిమాకు జి.యస్. రవికుమార్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా షూటింగ్ చాలా వరకు పూర్తయ్యింది. కానీ అనుకోని కారణాల వల్ల సినిమా విడుదల కాలేదు. ఆతర్వాత బాలీవుడ్ కు వెళ్లిన ప్రియాంక అక్కడ స్టార్ గా మారిపోయింది. ఇక తెలుగు స్టార్ రామ్ చరణ్ తో కలిసి జంజీర్ అనే సినిమా చేసింది. ఈ సినిమా తెలుగులోనూ డబ్ అయ్యింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడు మహేష్ బాబు సినిమాతో మరోసారి తెలుగులోకి ఎంట్రీ ఇస్తుంది. ఈ మహేష్ బాబు సినిమాలో ప్రియాంక మందాకినీ అనే పాత్రలో కనిపించనుంది.



## బెల్లం లేదా చక్కెర..

### చిన్న పిల్లల ఆరోగ్యానికి ఏది బెస్ట్!

పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం తల్లిదండ్రుల బాధ్యత. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అధిక షగర్ ఉండే బెల్లం, చక్కెర వంటి పదార్థాలను తినిపిస్తూ ఉంటారు. కానీ ఇది చాలా ప్రమాదకరం. రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బెల్లం లేదా చక్కెర ఇవ్వకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు . కానీ మీరు రెండు సంవత్సరాల తర్వాత పిల్లలకు బెల్లం ఇవ్వాలనుకుంటే, పరిమాణాన్ని తక్కువగా ఉంచాలి. బెల్లం, చక్కెరతో పోలిస్తే, బెల్లం పిల్లలకు ఇవ్వవచ్చు, కానీ తక్కువ పరిమాణంలో. చక్కెరతో పాటు, బెల్లం ఇనుము, మెగ్నీషియం వంటి ఖనిజాలను కూడా కలిగి ఉంటుంది, ఇవి పిల్లల ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.బెల్లం యొక్క దుష్ప్రభావాలు

బెల్లంలో చక్కెర ఎక్కువగా ఉంటుంది, ఇది పిల్లలకు అకస్మాత్తుగా శక్తినిస్తుంది. కానీ దీని తర్వాత అలసట, బలహీనత వస్తుంది.

బెల్లంలో చక్కెర లాగే చక్కెర ఉంటుంది. పిల్లలు పళ్ళు తోముకోకుండా తింటే, అది వారి దంతాలను మరక చేస్తుంది, కావిటీస్ ప్రమాదాన్ని పెంచుతుంది.

బెల్లం ఎక్కువగా తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరగడం వల్ల గ్యాస్, మలబద్ధకం లేదా కడుపు నొప్పి వస్తుంది. ముఖ్యంగా వేసవిలో బెల్లం ఎక్కువగా తినడం వల్ల పిల్లలు చికాకు పడతారు.

పిల్లలు బెల్లం ఎక్కువగా తింటే, అది దీర్ఘకాలంలో వారి ఇన్సులిన్ సెన్సిటివిటీని ప్రభావితం చేస్తుంది, డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది.

చక్కెర దుష్ప్రభావాలు

చక్కెరలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి, ఇది పిల్లల బరువును పెంచుతుంది, ఊబకాయం ప్రమాదాన్ని పెంచుతుంది.

ఎక్కువ చక్కెర తినడం వల్ల పిల్లలలో మూడ్ మూడ్ స్వింగ్స్ ఏర్పడతాయి. చక్కెర శరీరంలో ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది, ఇది అకస్మాత్తుగా శక్తి తగ్గడానికి కారణమవుతుంది, పిల్లలను చిరాకు లేదా అలసిపోయేలా చేస్తుంది.

చక్కెర దంతాలకు అంటుకుంటుంది, బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, ఇది దంతక్షయం, కావిటీలకు దారితీస్తుంది.

ఎక్కువ చక్కెర తీసుకోవడం దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. ఇది రక్తంలో ట్రైగ్లిజరైడ్స్ మరియు చెడు కొలెస్ట్రాల్ (%ాణూ%) స్థాయిలను పెంచుతుంది. పిల్లలలో అధిక చక్కెర వినియోగం మూడ్ స్వింగ్స్, దూకుడు, ఏకాగ్రత కష్టానికి దారితీస్తుంది.



## నోరు తెరిచి నిద్రపోతున్నారా.?

మనకి వివిధ రకాలుగా నిద్ర అలవాట్లు ఉంటాయి. కొంతమంది తల కింద ఎత్తైన పిల్లో పెట్టుకుని నిద్రపోతాం. మరికొందరు ఎలాంటి ఎత్తు అవసరం లేకుండా నిద్ర పోతారు. మరికొందరికి వాతావరణం ఎలా ఉన్నా దుప్పటి కప్పుకోకపోతే నిద్ర అసలు పట్టదు%ొ% ఇలా చాలా రకాలుగా చాలామందికి అలవాటు ఉంటుంది. అయితే నిద్ర లోకి వెళ్లిన తర్వాత కూడా మనకు తెలియకుండా కొన్ని పనులు చేస్తుంటాం. వీటిలో నోరు తెరుచుకొని నిద్రపోవడం ఒకటి. మరి నోరు తెరిచి నిద్రపోవడం దేనికి కారణం ఇదేమైనా ఆరోగ్య ప్రమాదాలకు కారణం అవుతుందా?చాలాసార్లు శ్రమతో కూడిన లేదా బరువైన పనులు చేస్తున్నప్పుడు మనుషులకు ఎక్కువ ఆక్సిజన్ అవసరం అవుతుంది. దీనికోసం నోరు ముక్కు రెండిటికి ద్వారా గాలి పీలుస్తాం. పరిగెడుతున్నప్పుడు, ఆటలు ఆడేటప్పుడు మనుషులు నోటి ద్వారా గాలి పీల్చడం కనిపిస్తుంది. కానీ చాలామంది నిద్రపోతున్నప్పుడు నోరు తెరిచి నోటి ద్వారానే శ్వాస తీసుకుంటున్నారు. దీని వెనక అనేది కారణాలు ఉన్నాయి. నోరు తెరచి నిద్రపోవడం సాధారణమైన విషయమని ఇది ఏ వ్యాధికి సంకేతం కాదని నిపుణులు తెలిపారు.ముక్కులో ఏదైనా సమస్య ఉన్న లేదా ముక్కు మూసుకుపోయిన నోటిని ఉపయోగించి శ్వాస తీసుకుంటారు అని వారు తెలుపుతున్నారు. అయితే నిద్రపోవడానికి సెప్టెంబర్ కార్టిలేజ్ కూడా ఒక కారణం అయి ఉండొచ్చు అని నిపుణుల అభిప్రాయం. ముక్కు నాలంలో ఒక ముఖ్యమైన భాగం సెప్టమ్. దీన్ని సెప్టెం కార్టిలేజ్ అంటారు. ఇది సహజంగా నీటర్ గా ఉండదు కొద్దిగా వంకరగా ఉంటుంది. ఎక్కువ వంకరగా ఉన్నప్పుడు నోటి ద్వారా శ్వాస తీసుకోవడం అవసరమవుతుంది. ఈ సమస్య తీవ్రమైతే సెప్టో ప్లాస్టి ఆపరేషన్ ద్వారా నయం చేయవచ్చని నిపుణులు అంటున్నారు. కానీ వ్యక్తి నిద్రపోతున్నప్పుడు నోరు తెరిచి ఉంచి పెద్ద శబ్దం చేస్తూ స్వాస తీసుకుంటున్న లేదా గురక పెడుతున్న వైద్యులను సంప్రదించడం మంచిదని నిపుణుల సలహా.





## ఢిల్లీకి కేఎల్ రాహుల్..

ఐపీఎల్ 2026 (%ఞూ% 2026) మెగా వేలానికి ముందు ఆటగాళ్ల రిటెన్షన్ విధానంపై క్రికెట్ నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్‌ను తమ జట్టులో చేర్చుకోవడం గురించి సురేష్ రైనా ఆసక్తికరమైన అంచనా వేశారు. అలాగే, సన్‌రైజర్స్ హైదరాబాద్ ( జట్టును మాథ్యూ హేడెన్ విశ్లేషించారు.

ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్‌ను అట్టిపెట్టుకోవాలి %-% సురేష్ రైనా

భారత మాజీ క్రికెటర్ సురేష్ రైనా మాట్లాడుతూ%ొ% ఐపీఎల్ 2026 మెగా వేలానికి ముందు ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్, వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌ను అట్టిపెట్టుకునే అవకాశం ఉందని లేదా ట్రేడ్ చేసుకునే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు.

“ఢిల్లీకి ఓపెనింగ్ చాలా కీలకం. పృథ్వీ షా స్థిరమైన ఫామ్‌లో లేడు. ఒకవేళ రిషబ్ పంత్ పూర్తిగా ఫిట్‌గా లేకపోతే, కేఎల్ రాహుల్ లాంటి అగ్రశ్రేణి భారత బ్యాట్స్‌మెన్‌ను సొంతం చేసుకోవడానికి ఢిల్లీ క్యాపిటల్స్ తప్పకుండా ప్రయత్నిస్తుంది,” అని రైనా ఒక టీవీ షోలో వ్యాఖ్యానించారు. రాహుల్ స్థిరంగా పరుగులు చేయగలడని, వికెట్ కీపింగ్ నైపుణ్యం కూడా ఉండటం జట్టుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని రైనా నొక్కి చెప్పారు. ఢిల్లీకి చెందిన రాహుల్‌ను సొంతం చేసుకోవడం ద్వారా ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్యాన్ బేస్‌ను కూడా పెంచుకోవచ్చని రైనా తెలిపారు.

అతిపెద్ద సమస్య అదే %-% మాథ్యూ హేడెన్..

ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (%ూ=ఎ%) జట్టు సమస్యను గుర్తించారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో %ూ=ఎ% మిడిల్ ఆర్డర్, ఫినిషింగ్ విభాగంలో స్థిరమైన ప్రదర్శన కనబరచకపోవడం గురించి ఆయన మాట్లాడారు.

“సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అతిపెద్ద సమస్య, వారికి ఒక సరైన ఫినిషర్ లేకపోవడం. వారి టాప్-ఆర్డర్ చాలా పటిష్టంగా ఉంది, కానీ చివర్లో వచ్చే వికెట్లు పడిపోవడం లేదా భారీ హిట్టింగ్ చేయడంలో ఇబ్బంది పడటం మనం చూశాం,” అని హేడెన్ విశ్లేషించారు. విదేశీ బ్యాటర్‌పై ఆధారపడకుండా, భారత జట్టుకు చెందిన ఒక బలమైన ఫినిషర్‌ను జట్టులో చేర్చుకోవాలని ఆయన సూచించారు. అప్పుడే జట్టు ఒత్తిడిని సమర్థవంతంగా నిర్వహించగలదని ఆయన అభిప్రాయపడ్డారు.

“మహేంద్ర సింగ్ ధోని లేదా హార్దిక్ పాండ్యా లాంటి అనుభవజ్ఞుడైన ఫినిషర్ జట్టుకు చాలా అవసరం. వేలంలో ప్రధానంగా ఈ స్థానంపై దృష్టి పెట్టాలి,” అని హేడెన్ పేర్కొన్నారు.



## రిటైన్ చేస్తారా వదిలేస్తారా?

కోసం ఆటగాళ్లను నిలుపుకోవడానికి చివరి తేదీ నవంబర్ 15. ఆ తేదీ నాటికి, అన్ని ఫ్రాంచైజీలు తమ నిలుపుకున్న ఆటగాళ్ల జాబితాను సమర్పించాల్సి ఉంటుంది. ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీలు ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రశ్న విప్రజ్ నిగమ్, యష్ దయాల్‌లను నిలుపుకోవాలా వద్దా అనేది. నిజానికి, ఈ ఇద్దరు ఆటగాళ్లపై ఇటీవల అత్యాచార ఆరోపణలు వచ్చాయి.

విప్రజ్ నిగమ్ విషయంలో డిల్లీ క్యాపిటల్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు?

అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న తాజా పేరు విప్రజ్ నిగమ్ , అతను ఐపీఎల్ చివరి సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడాడు. ఐపీఎల్ 2025కి ముందు జరిగిన మెగా వేలంలో ఆల్ రౌండర్ విప్రజ్‌ను ఢిల్లీ ఫ్రాంచైజీ రూ. 50 లక్షలకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చివరి సీజన్‌లో విప్రజ్ ఢిల్లీ తరపున 14 మ్యాచ్‌లు ఆడి 142 పరుగులు చేసి 11 వికెట్లు పడగొట్టాడు.

ఐపీఎల్‌లో ఢిల్లీ తరపున విప్రజ్ బహుముఖ ప్రజ్ఞాశాలి. అయితే, ఐపీఎల్ 2026 కోసం ఆటగాళ్లను నిలుపుకునే ప్రక్రియకు ముందు ఈ ఆటగాడి పరిస్థితి కొద్దిగా మారిపోయింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఒక మహిళా క్రికెటర్ ఐపీఎల్ ఆటగాడు విప్రజ్ నిగమ్ తనను పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చి తనపై అత్యాచారం చేసి దాడి చేశాడని ఆరోపించింది. మహిళా క్రికెటర్ విప్రజ్ నిగమ్‌పై నోయిడా ఎక్స్‌ప్రెస్‌వే పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ దాఖలు చేసింది. అయితే, విప్రజ్ నిగమ్ నవంబర్ 8న బారాబంకి పోలీస్ స్టేషన్‌లో మహిళా క్రికెటర్‌పై బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని ఆరోపిస్తూ ఫిర్యాదు చేసింది.

విప్రజ్ లాగా యష్ దయాల్‌ను రిటైన్ చేసుకుంటారా..?

ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే, ఒక అమ్మాయి వివాదంలో చిక్కుకున్న విప్రజ్ నిగమ్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ నిలుపుకుంటుందా? యష్ దయాల్ విషయంలో ఢిల్లీ ఫ్రాంచైజీ కూడా ఇలాంటి ప్రశ్నలను ఎదుర్కొంటుంది. విప్రజ్ కంటే ముందు, యష్ దయాల్‌పై కూడా అత్యాచారం ఆరోపణలు ఉన్నాయి. ఆ ఆరోపణల కారణంగా, అతను లీగ్‌లో ఆడకుండా నిషేధించారు.

గత సీజన్‌లో యష్ దయాల్‌ను రూ. 5 కోట్లకు (సుమారు %వి%1.5 మిలియన్లు) అట్టిపెట్టుకుంది. అంటే అతను 2024 నుంచి ఫ్రాంచైజీలో ఉన్నాడు. కానీ అతను హ్యాట్రిక్ అట్టిపెట్టుకోగలడా? గత సీజన్‌లో తో కలిసి టైటిల్ గెలుచుకున్న యష్ దయాల్ గురించి ఈ ప్రశ్న తలెత్తింది. ఎందుకంటే, అతను కూడా 17 ఏళ్ల మైనర్ బాలికను వివాహం చేసుకుంటానని హామీ ఇచ్చి అత్యాచారం చేశాడని ఆరోపణలు ఎదుర్కొన్నాడు. అప్పటి నుంచి ఘాజియాలో కేసు నమోదైంది.

ఆర్‌సీబీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది?

యష్ దయాల్ ఓ ఎడమచేతి వాటం బౌలర్.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..